# ఆత్మీయ విందుకు రండి

## జిల్లా అధికారులకు టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్ వన సమారాధనకు ఆహ్వానం







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్...

టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోవు టీ ఎన్ జీ ఓస్, టీజీఓస్, రెవెన్యూ, పంచాయతిరాజ్, 4 క్లాస్, డ్రైవర్స్ సంఘాల ఉద్యోగుల కార్తీక వనభోజనానికి జిల్లా అధికారులను, ఉద్యోగులను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్, ఆడిషినల్ కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆడిషినల్ కలెక్టర్(అర్బన్ లోకల్ బాడీస్ ) మొగిలి స్నేహాలత, డీఎఫ్ ఓ విక్రమ్ సింగ్ సిద్ధార్థ, డీఆర్ డీ ఓ ఎండీ.గౌస్, డీఈఓ ఎస్. యాదయ్య. డీఐఈఓ రవి బాబు, డీఆర్ ఓ శిరీష, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ సుమ, అర్బన్ తహసీల్దార్ ఎమ్. శైలజ, కుసుమంచి తహసీల్దార్ మీనన్, కలెక్టరేట్ ఏఓ మదన్ గోపాల్, డ్- సూపెరిటెండెంట్ తూమాటి శ్రీనివాస్, రమణి, ఖమ్మం పరిధిలో ఉన్న ప్రభుత్వ జిల్లా అధికారులను మరియు అన్ని కార్యాలయాల ఉద్యోగులందరినీ ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హసన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు దారావత్ భాస్కర్, ఖమ్మం నగర అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, వైరా యూనిట్ కార్యదర్శి స్వప్న, మున్సిపల్ జ్యోతి, మల్లీశ్వరి, వై శ్రీనివాసరావు, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు పిరంగి శ్రీనుగారు, కరణ్ సింగ్, పురుషోత్తం రెడ్డి, బుద్ధ రామకృష్ణ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్, రజబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనభోజనాలకు వచ్చి అందరితో ఆత్మీయ విందులో పాల్గొనాలని కోరారు.






# శ(సు)భాష్ చంద్రబోస్..

## విద్యార్థుల ప్రతిభకు రూ.లక్ష వితరణ.. ప్రముఖ వ్యాపారవేత్త కేసా సుభాష్ చంద్రబోస్, కేసా శారద దంపతుల ఔదార్యం

వనం నాగయ్య, కెరటం న్యూస్

గ్రామీణ ప్రాంతంలో సర్కారు బడుల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు భారీ ప్రోత్సాహం అందించేందుకు, ఇదే క్రమంలో ప్రభుత్వ విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత దగ్గర చేసేందుకు ప్రముఖ వ్యాపార వేత్త, హ్యూండయ్ కార్ల కంపెనీ అధినేత కేసా సుభాష్ చంద్రబోస్, ఆయన సతీమణి కేసా శారద దంపతులు ఒక పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టారు. తమ స్వగ్రామం, తాము చిన్నప్పుడు చదివిన పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందకు రియల్ శ్రీమంతునిగా మారారు. నవంబర్ 14న జరిగిన బాలల దినోత్సవం సందర్భంగా 6నుండి



10వ తరగతి చదివే విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహకంగా ప్రతీ సంవత్సరం రూ.లక్ష వితరణగా అందజేస్తానని గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. ప్రకటించడమే తరువాయి లక్ష రూపాయల నగదును హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పుట్టిన గడ్డకు ఎంతో కొంత మేలు చేయాలన్న తమ ఆశయాన్ని ఈ విధంగా తీర్చుకుంటున్న కేసా సుభాష్ చంద్రబోస్, శారధ దంపతులకు గ్రామస్తులు, పెద్దగోపతి స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు తమ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను ప్రోత్సహిం చేందుకు కేసా దంపతులు తలపెట్టిన కార్యక్రమం ఎంతో విలువైందని కొనియాడారు. నగదు బహుమతి ఇవ్వడానికి ముందుకు రావడం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

